# విషాదాంత ప్రేమేర్ కథేర్

అనగనగా ఒక మదరాసీ నిర్మా ఁ. అందువల్ల అతను బెంగాలీకథ కావాల ుకున్నాడు. అందువల్ల కలకత్తా వెళ్ళాడు. బ లెడు డబ్బు పట్టుకుని జోలెడు కథలు కొనా ని. తెలుగూ మదరాసీ అంటే బావుండద బొంగాలీ బాబుడాబు తొడుక్కుని ఆషొ ష్ అంటూ, మద్రాసీ కథలు చెత్తేర్ చెదారేర్ నుకుంటూ వెళ్ళాడు. ఒక హోటలుకెళ్ళి ఁ ఁకి రేటెంత అన్నాడు. ఏవుంది సార్ ఁ ఫీల్డులో తెలుగుకథ, కిచ్చేటంత —అన్నాఁ ఁ మానేజర్. ఓస్ ఇంతేనా అయితే ఇంకా గొఁ ఁ హోటలు



బొమ్మలు వేసింది 

కెళ్తానన్నాడు నిర్మాత. అంతలోనే ఆశ్చర్యపడ లేచి ముహం కడుక్కుని టీ తాగి తందనాలాడి



పాడి, సార్ మీరు గొడ్డుతెలుగు మాట్లాడుతున్నారే. మీరు తెలుగూ సార్! అన్నాడు. యస్సార్. అవునుగాని ఏవిటి సార్ మన వాళ్ళంతా కలకటామీద పడుతున్నారు. ఈ పాటి మనవాళ్ళు రాయలేరండీ అన్నాడు. ఆ మనవాళ్ళట్టి వెధవాయలోయ్ అన్నాడు నిర్మాత. ఈమాట నిర్మాతలనే అన్నాడని అపోహ పడబోయి ఆపుకుని బహూశా కథకులనే అయివుంటుందని సమాధాన పరచుకుని వూరుకున్నాడు మానేజరు.

ఆ తర్వాత నిర్మాత ఎక్కడికివెళ్ళినా ఇదే వరస అయింది. కొంపతీసి కలకటా అనుకుని విశాఖపట్నంలోనో, విజినారంలోనో దింపెయ్యలేదుకదా రైలువాడు అని భంపపడ్డాడు. కారణం ఊరంతా మదరాసీలే. బెంగాలీలు ఒకటీ, అరా తగుల్తున్నారు. అలా తగిలిన వాళ్ళలో ఒక చక్కని చిన్నది గిరుక్కున వెనుదిరిగి చురుక్కున చూసి ఇడియట్ కళ్ళు కనబళ్ళేదా అంది. అరె మీరుకూడా తెలుగూనేనా అన్నాడు నిర్మాత కళ్ళు విప్పార్చి. ఆఫ్‌కోర్సు కాదు. మానాన్న బెంగాలీ ప్రొడ్యూసరు, మాయింటిక్ కథలకోసం మదరాసీలు వస్తారు. వాళ్ళమాటలు వినగా వినగా తెలుగు తగులుకుంది. బట్ ఇటీజ్ స్వీట్ లాంగ్వేజ్. ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్ అంటారుటగా. దేశ భాషలందు తెలుగు లెస్సంటారుగా. తెలుగా చాలా తియ్యని భాష అందా చిన్నది తియ్యగా. ఆ అమ్మాయి డైలాగులో మెదటివాక్యం విని నిశ్చేష్టుడైపోయిన నిర్మాత చేష్టుడై సిగ్గుపడి, మా మొహం, మీ ముందు మా యిదెంత, అసలు మా వాళ్ళందరికీ బెంగాలీ అంటేనే యిష్టం తెలుక్కన్న. ఐ లవ్ శరత్ ఐ లవ్ ఆల్ బెంగాలీ హిట్ పిక్చర్స్. ఐ లవ్ బెంగాలీస్ ఐ లవ్ యు. మీ కళ్ళు బెంగాలీ హిట్‌లో డైలాగుల్లా మెరుస్తున్నాయి. మీ యవ్వనం బెంగాలీ హిట్ కథలా బింకంగావుంది. మీ జుట్టు బెంగాలీ హిట్ కథలా పొట్టిగా ఉంది. దీనికి తెలుగునవరం కలిపి నరోజాదేవి జఘనాలవరకూ జడల్లి అరవపూలు తురిమితే అయ్యబాబోయ్ నేచెప్పలేను అన్నాడు నిర్మాత. ఈ ముఖస్తుతితో ఆ చిన్నదాని గుండె ఝల్లుమంది. హఠాత్తుగా ఆ యువకుడికి హృదయం సమర్పించింది. అయింది తనంది పుచ్చుకుందా మనే వరకూ సదరు హృదయం తనలోనే ఉన్నట్లు గమనించి సిగ్గుపడి పైట

సవరించుకుని, చాలు కొంచెం ఆసింటా కూర్చోండి నాన్నొస్తున్నాడు అంది

నాన్నగారొస్తూనే ముక్కుపుటాలు గరేస్తూ, "ఎవరక్కడ, ఇక్కడ తెలుగు ప్రొడ్యూసరు ఉన్నాడు ఎవరూ?" అన్నాడు.

"నేను కాదు నాన్నా" అంది అమ్మాయి. తండ్రి, నిర్మాత వంక చూశాడు 'ఆయన కూడా కాదు. ఆయన మనవాడే. వెంకటరావు. తెలుగువాళ్ళు మన కథలతో పిక్చర్లు తీసి బాడుపడిపోతున్నారన్న దీనితో ఆయనే అక్కడకెళ్ళి తీదామని చూస్తున్నారు అంది అమ్మాయి.

వెంకటరావు సిగ్గుపడి ముడుచుకుపోయాడు.

అయితే రండి అని గర్భగుడిలోకి తీసుకెళ్ళి ఐదారు హిట్‌లు చూపించాడాయన.

ఐదారూ నాకిచ్చెయ్యండి అన్నాడు నిర్మాత. అన్నీ మీకెందుకు ఒకటే తీస్తారు అన్నాడు బూషోబాబు. చిత్తం సాయంత్రం మెయిలుకి మళ్లీ ఓ బోగీడు జనం వస్తున్నారు. కాంపిటీసను, నాలుగు నాకంట్రోల్లో వుంటే...

ఆమాటొద్దు. ఇక్కడ కంట్రోలయ్య ఒకాయన ఉన్నాడు. మదరాసీయే. ఎవరిక్కావలసినా ఆయన ద్వారా రావాలి. ఆయన ఇక్కడ టోకు రాక్షసుడు. అసలు మీకివి చూపించడమే నేరం. ఆయనకి తెలిస్తే కొంప మునుగుతుంది. అమ్మడం అసలు వల్లకాదు....

నిర్మాత, ప్రియురాలి వంక దీనంగా చూచాడు. ఆమెలా ఉన్న అతని హృదయం గొల్లున ఘోషించింది.

పితాజీ అంది బెంగాలీలో

యే ఖాన్‌దాన్ కీ ఇజ్జత్ ... నాలిక కరచుకొని, క్షామేరా బేటీ అన్నాడాయన. అమ్మాయి సిగ్గుతో నవ్వి, నిర్మాత పాణిని గ్రహించింది. ఇయం సీతా మమ సుతా అనుకుని తండ్రి పొంగిపోయాడు. నీ మనసుని కాదంటానమ్మా. తప్పకుండా. నవ్వుతన్ని

పెళ్ళాడితే ఒకటేమిటి ఐదారు పిక్చర్లూ అతనికే అమ్మేస్తాను అన్నాడు తండ్రి ఉదారంగా.

నిర్మాత ఎగిరి గంతు వేశాడు.

మర్నాడు కలకత్తాలోని తెలుగు నిర్మాతలందరికీ పార్టీ ఇచ్చాడు. వాళ్ళు సన్మాన సభ జరిపారు.

నాదేం అదృష్టమంటే, జన్మ ధన్యమైంది. ఏక్‌దమ్‌న ఐదారు హిట్ పిక్చర్లు దొరికాయి అన్నాడు నిర్మాత, ఉత్సాహంగా, గర్వంగా.

ఆ మాట వినగానే అమ్మాయి గుండె గుభేలుమంది. ప్రాణం నీరుగారిపోయింది. అయితే... అయితే...నువ్వు నన్ను ప్రేమించడంలేదు. మానాన్న దగ్గిరున్న పిక్చర్ల కథల కోసం నాకు మనసిచ్చి పెళ్ళాడతానన్నావు అంతే అంది కిటికీలోంచి బయటికి చూస్తూ. కిటికీ తలుపు మూసివున్నందువల్ల, గొళ్ళాలు ఓపట్టాన ఊడి రానందువల్ల వెనక్కి తిరిగింది కోపంగా

నిర్మాత కిటికీ మీద కోపంకూడా తన మీదే అనుకుని ఆమె కెంతో నచ్చ చెప్పాడు. నేను నిన్ను నిజంగా ప్రేమిస్తున్నాను. కథల కెట్సుకోటంకాక నీ కోసం కూడా నిన్ను ప్రేమిస్తున్నాను అని పరి పరి విధాల చెప్పాడు. ఆమె వినలేదు.

ఇక్కడిలా ఆలస్యంచేస్తే, ఈ పిక్చర్లనింకుముందు చూచి వుండగల ఇతర మదరాసీ కథాధరులు వీటిలో అయిడియాలు క్లైమాక్సు ట్విస్టులుకొట్టేసి మదరాసీ కథల్లో కలిపేసి పిచ్చర్లు తీసేస్తారని భయపడి హడావుడిగా పరిగెత్తాడు నిర్మాత. ఆర్నెల్లు తిరిగేసరికి అతను రెండు పిచ్చర్లు తీశాడు.

ఈ లోపల ఆ అమ్మాయికి ఎన్నో వుత్తరాలు రాశాడు మీ పిచ్చర్ల కోసం కాదు; నీ కోసం నిన్ను ప్రేమించాను అంటూ.

ఒకనాడు ఆ పిల్ల బొంబాయి కెళ్ళేసరికి ఆమెనుచూసి బొంబాయి బాలిక అనుకుని ఒక మద్రాసు నిర్మాత హిందీ పిచ్చరులో మద్రాసీ యువతి వేషానికి బుక్ చేయడంతో ఆమె బంధుమిత్ర సపరివారంగా విమానం ఎక్కి మద్రాసువచ్చి విడిసింది. అనుకోకుండా తన మాజీ మనోహరుడు తీసిన చిత్రాలు రెండూ ఒక స్టూడియోలో చూసింది.

ఒక్కసారిగా ఆమె కళ్ళు తెరుచుకున్నాయి. ఆపోహ చెరిగిపోయింది. నిర్మాతకి నిజంగా తనతండ్రి కథలమీద మోజులేదని రుజువైపోయింది. ఎందుకంటే అతను కొని తీసుకొనివచ్చిన కథలు ఆధారంగా అని చెప్పి మరీ, ఈ పిచ్చర్లు తీసినా, వాటికీ వీటికీ ఏకోశానా పోలిక లేదు. అంత పూర్తిగా పరిమార్చి మదరాసీ పిచ్చరు తీశాడు! అనుకుంది. ఎంత నిర్మల హృదయం అని కూడా అనుకుంది.


పక్కఫ్లోర్‌లో రీ రికార్డింగు ఆర్కెస్ట్రా గొల్లుమంది. ప్రాణనాథ్ నిన్ను అపార్థం చేసుకున్నాను అంటూ నిర్మాత కాళ్ళమీదపడి లేచి కౌగలించుకోబోయింది ఆ అమ్మాయి.

నిర్మాత ఆమెవంక ఎగాదిగా చూశాడు. ఆమె మద్రాసీ పిక్చరుకు కావలిసిన సౌతిండియన్ వేషంలో ఉంది.

"నువ్వు నా మనసు హరించిన బెంగాలీ పిల్లవికావు. నువ్వు ఎవరో మదరాసీవి, నువ్వు నాకక్కరలేదు..." అంటూ హెవీప్రాజెక్షన్ బిల్లు పట్టుకుని బరువుగా అడుగువేసుకుంటూ వెళ్ళిపోయాడు నిర్మాత...



రాసింది :





(జ్యోతి ప్రారంభ సంచిక నుంచి)